యాదవ ప్రముఖుల మద్దతు కూడగడుతున్న విజయలక్ష్మి



మహేష్ యాదవ్ మద్దతు కోరుతున్న విజయలక్ష్మి యాదవ్

బోరబండ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న కంజర్ల విజయలక్ష్మి యాదవ్ తన అభ్యర్థిత్వాన్ని బలపరిచేందుకు యాదవ ప్రముఖుల మద్దతు కూడగడుతున్నారు. ఈ మేరకు నియోజకవర్గ పరిధిలోని యాదవ సంఘాల ప్రముఖులు, ప్రతినిధులను స్వయంగా కలుస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పనిచేసిన దివంగత లక్ష్మీనారాయణ యాదవ్ కోడలైన విజయలక్ష్మి తనకు టికెట్ లభిస్తే తప్పకుండా విజయం సాధిస్తానన్న ధీమా వ్యక్తం చేస్తున్నారు.



కేసీఆర్ మోసాల కార్డును విడుదల చేస్తున్న మంత్రి వివేక్ వెంకటస్వామి

రావణ దహనం వైభవంగా నిర్వహిస్తాం

● మంత్రి వివేక్ వెంకటస్వామి

బోరబండ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): కొన్ని దశాబ్దాలుగా జరుగుతున్నట్లే బోరబండ బస్టాపు వద్ద ఈసారి కూడా రావణ దహనం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. బోరబండ సైట్-1 కాలనీ షహీద్ తుర్రెబాజ్ ఖాన్ సామాజిక భవనంలో కార్పొరేటర్ ఎం.డి.బాబా ఫసి యుద్దీన్ ఆధ్వర్యంలో దసరా వేడుకలపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాలకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖల అధికారులకు సూచించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మోసాల పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు మువ్వా విజయ్ బాబు, బంద్రు శోభారాణి, మల్‌రెడ్డి రాంరెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహ్మద్ ముస్తఫా పాల్గొన్నారు.



సమాజ సేవలో పోలీసులు ముందుంటారు

● సీపీ వీసీ సజ్జనార్



దివ్యాంగులకు వీల్‌చైర్లు పంపిణీ చేసిన హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): కేవలం శాంతిభద్రతల పరిరక్షణే కాకుండా, మానవతా దృక్పథంతో ప్రజలకు సేవ చేయడంలో కూడా పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ తెలిపారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లోని కమిషనరేట్‌లో బుధవారం వికలాంగుల నెట్‌వర్క్, ఫ్రీడం అసోసియేషన్, ట్రిపుల్ ఆర్ ఫౌండేషన్, ఎన్‌ఏఎంసీ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న సీపీ దివ్యాంగులకు వీల్‌చైర్‌లు పంపిణీ చేశారు. సమాజంలోని నిస్సహాయులకు, ముఖ్యంగా దివ్యాంగులకు అండగా నిలవడం మనందరి బాధ్యత అన్నారు. దివ్యాంగులకు వీల్ చైర్‌లు పంపిణీ చేసిన స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో అడిషనల్ సీపీ క్రైం తఫ్సీర్ ఇక్బాల్, డీసీపీ అపూర్వారావు, దివ్యాంగుల సంఘాల నాయకుడు ఎం. శ్రీనివాసులు, న్యాయవాది రాపోలు భాస్కర్, డాక్టర్ విజయభాస్కర్, టీవీ నటుడు లోహిత్‌కుమార్, పీడబ్ల్యూఏ ట్రస్ట్ సభ్యుడు చిదం శ్రీనివాస్, ఎన్‌ఏఎంసీ ట్రస్ట్ సభ్యులు స్వామ్రాజ్యలక్ష్మి, కిరణ్ పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పర్యవేక్షణను బలోపేతం చేయాలి

● జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రభావవంతంగా జరిగేలా పర్యవేక్షణను బలోపేతం చేయాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. ఖైరతాబాద్ జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో పారిశుద్ధ్య కార్యక్రమాల అమలుపై కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్, ఏసీ శానిటేషన్ రఘు ప్రసాద్‌తో సమీక్ష నిర్వహించారు. ప్రైమరీ కలెక్షన్‌లో ఉన్న లోటుపాట్లు, జీవీపీ క్లియరెన్స్, అదనపు బిన్ల ఏర్పాటు, చెత్త సేకరణలో ఉన్న సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో శానిటేషన్ కార్యక్రమాలు ప్రభావవంతంగా చేపట్టేందుకు అధికారులు పర్యవేక్షణ పెంచాలన్నారు. చెత్త సేకరణ వాహనాలపై పర్యవేక్షణ ఉండాలని, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి చేసిన పనులను పరిశీలించి, ప్రతిపాదిత నిర్మాణాత్మక పరిష్కారాలను కమిషనర్ సమీక్షించారు. నగరంలో స్వచ్ఛత కార్యక్రమాలు మరింత మెరుగుపడాలని, జవాబుదారీతనం, సమయానుకూల చర్యలు, పర్యవేక్షణ పెంచాలని అధికారులను ఆదేశించారు.



టీజీపీసీబీలో జేసీఈఎస్ ఉద్యోగ విరమణ



నాగేశ్వర్‌రావును సత్కరిస్తున్న టీజీపీసీబీ ఉన్నతాధికారులు, ఉద్యోగులు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలిలో జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ సైంటిస్ట్(జేసీఈఎస్)గా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన డి.నాగేశ్వర్‌రావును ఉన్నతాధికారులు, ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. బుధవారం పీసీబీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సభ్య కార్యదర్శి జి.రవి మాట్లాడుతూ జేసీఈఎస్‌గా నాగేశ్వర్‌రావు అందించిన సేవలను ప్రశంసించారు. భావి జీవితం మరింత సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ కాలుష్య నియంత్రణ మండలిలో 35 సంవత్సరాల పాటు పనిచేసే అవకాశం లభించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. సుదీర్ఘమైన ఉద్యోగ జీవితంలో తనకు సహకరించిన అధికారులకు, ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ బి.రఘు, పర్యావరణ శాస్త్రవేత్త ప్రసన్నకుమార్, ఇతర విభాగాల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

డీఆర్‌సీ కేంద్రం పరిశీలన

యూసుఫ్‌గూడ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక హడావుడి మొదలైంది. ఇప్పటికే ఎన్నికల అధికారులు తుది ఓటరు జాబితాను ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఎన్నికల అధికారి, సికింద్రాబాద్ ఆర్డీవో పి.సాయిరాం, ఏఆర్‌ఓ, సర్కిల్-19 డీఎంసీ రజనీకాంత్‌రెడ్డి, అధికారులు బుధవారం యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్ రెడ్డి(కేవీబీఆర్) ఇండోర్ స్టేడియంలోని డీఆర్‌సీ కేంద్రాన్ని పరిశీలించారు. ఇక్కడి నుంచే పోలింగ్ బూత్‌లకు ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లు వెళ్తాయి. ఈవీఎం, వీవీ ప్యాట్‌లు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌ను తనిఖీ చేశారు. వాహనాలు నిలిపే ప్రాంతాన్ని వారు పరిశీలించారు. నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా ఎన్నిక నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రజలు, రాజకీయ నాయకులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

భర్తను సుత్తితో కొట్టి చంపిన భార్య

● కల్లు తాగిన మైకంలో దారుణం

బోరబండ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): తాగిన మైకంలో భర్తను సుత్తితో కొట్టి చంపిన భార్య ఉదంతమిది. బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎస్పీఆర్ హిల్స్ రాజీవ్‌గాంధీనగర్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్ పెద్దకొత్తపల్లికి చెందిన దేవరపాగ బాలస్వామి(60), డి.దేవమ్మ(54) భార్యాభర్తలు. బతుకు దెరువు కోసం చాలా ఏళ్ల క్రితం నగరానికి వచ్చి ఎస్పీఆర్ హిల్స్ రాజీవ్‌గాంధీనగర్ గుడిసెల్లో ఉంటున్నారు. దంపతులిద్దరూ ఉదయాన్నే కూలీ పనికి వెళ్లి, సాయంత్రం ఇంటికి వస్తూ కాంపౌండ్‌లో కల్లు తాగేవారు. తాగిన మైకంలో ఇద్దరూ అరుస్తూ గొడవ పడుతుంటారు. ఈ క్రమంలోనే మంగళవారం రాత్రి కల్లు తాగిన దంపతులిద్దరూ గొడవపడ్డారు. ఇద్దరి మధ్య మాటామాట పెరగడంతో తీవ్ర ఆవేశానికి గురైన దేవమ్మ ఇంట్లోని పెద్ద సుత్తితో భర్త బాలస్వామి తలపై గట్టిగా మోదింది. తీవ్రంగా గాయపడిన బాలస్వామి అక్కడికక్కడే మృతిచెందాడు. ఇంత జరిగినా చుట్టుపక్కల వాళ్లు రోజూ జరిగే తంతే అనుకొని లైట్‌గా తీసుకున్నారు. దేవమ్మ స్వయంగా బయటకు వచ్చి చెప్పే వరకు విషయం ఎవరికీ తెలియలేదు. సమాచారం అందుకున్న కుటుంబసభ్యులు రక్తపు మడుగులో పడి ఉన్న బాలస్వామిని సమీపంలోని ఆస్పత్రికి తరలించగా అప్పటికి మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. బోరబండ పోలీసులు బాలస్వామి మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. ఇదిలా ఉండగా, మృతుడు బాలస్వామి భార్య దేవమ్మను తరచూ వేధించేవాడని, రక్తం కారేలా కొట్టేవాడని, జుట్టు పట్టి బలవంతంగా బయటకు ఈడ్చుకు వచ్చేవాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో కుటుంబసభ్యులు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం రాజీవ్‌గాంధీనగర్ బస్తీలో మంత్రి వివేక్ పాల్గొన్న కార్యక్రమంలో కల్లు తాగిన మత్తులో ఉన్న దేవమ్మ డ్యాన్స్ కూడా చేసిందని బస్తీవాసులు తెలిపారు. కుమారుడు డి.వెంకటేష్ ఫిర్యాదు మేరకు బోరబండ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జయ.. జయహే.. మహిషాసుర మర్ధిని

బంజారాహిల్స్/అమీర్‌పేట, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): దేవీ శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా చివరి రోజు బుధవారం ఆలయాల్లో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లిని మహిషాసురమర్ధినిగా అలంకరణ చేసి పూజాదికాలు చేశారు. బాపూనగర్‌లో బస్తీ అధ్యక్షుడు హరిసింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకుని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషకుమారి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, నామన సంతోష్ కుమార్, గోపీలాల్ చౌహాన్, వనం శ్రీనివాస్, కూతురు నర్సింహ, గుడిగె శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. శ్రీనగర్‌కాలనీ భ్రమరాంబ మల్లిఖార్జునస్వామి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ అనంతరం పూర్ణాహుతి చేశారు. అమీర్‌పేట ఆలయంలో జరిగిన అన్నదానంలో కార్పొరేటర్ వనం సంగీతాశ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.


మహిషాసురమర్దిని అలంకరణలో అమీర్‌పేట సోనాబాయి అమ్మవారు


బాపూనగర్‌లో అమ్మవారి ప్రతిమను దర్శించుకున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్


ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూతురు నైమిశా రెడ్డి జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లిని దర్శించుకున్నారు. అనంతరం ఆమె మహిషాసుర మర్దినిదేవీగా అలంకరణలో అమ్మవారిని దర్శించుకున్నారు.


మహిషాసురమర్దినిగా దర్శనమిచ్చిన జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి


శ్రీనగర్‌కాలనీ భ్రమరాంభ ఆలయంలో పూర్ణాహుతి నిర్వహిస్తున్న అర్చకులు

'సీతా స్వయం వరం' నాటక ప్రదర్శన

హైటెక్ సిటీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్ ఖానాపేట్‌లోని కోహినూర్ బై ఆరో రియాల్టీ ప్రాంగణంలో గోడి సతీష్ రెడ్డి, విజేతరెడ్డి ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు బుధవారం ముగిశాయి. ఇందులో భాగంగా 'సీతా స్వయం వరం' నాటకాన్ని ప్రదర్శించారు. సంప్రదాయ వేషధారణలో పిల్లలు అలరించారు.


'సీతా స్వయం వరం' నాటక ప్రదర్శనలో పిల్లలు

ఆయుధ పూజ


బంజారాహిల్స్ పోలీసుస్టేషన్‌లో ఆయుధపూజ చేస్తున్న ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర, సిబ్బంది


మధురానగర్ పీఎస్‌లో ఆయుధ పూజ చేస్తున్న ఇన్‌స్పెక్టర్ హెచ్.ప్రభాకర్, డీఐ శ్రీనివాస్, ఎస్ఐలు సాయికుమార్‌గౌడ్, సుష్మ, శ్రీనివాస్, భానుచందర్‌గౌడ్, సిబ్బంది


క్విక్ రెస్పాన్స్ టీం వాహనాలకు పూజలు చేస్తున్న మేడ్చల్ జోన్ సీఈ కామేష్, సైబర్‌సిటీ ఎస్ఈ చంద్రశేఖర్, పలు సర్కిళ్ల ఎస్ఈలు, ఇంజనీర్లు, సిబ్బంది

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

మారేడుపల్లి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి మండలంలోని 9మంది లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే శ్రీ గణేశ్ మంగళవారం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అందజేశారు. చెక్కుల పంపిణీ అనంతరం ఆయన లబ్ధిదారులతో మాట్లాడుతూ ముందుగా లబ్ధిదారులకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకం ద్వారా వివాహం చేసిన ప్రతి పేద కుటుంబానికి రూ.1,00,116 లను ప్రభుత్వం అందజేస్తుందని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కల్యాణలక్ష్మి చెక్కులు మరింత త్వరగా మంజూరు అవుతున్నాయని, ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం అందజేసి పేద ప్రజల ఇళ్లల్లో ప్రతిరోజు పండుగ జరిగేలా కృషి చేస్తుందని చెప్పారు.





కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేశ్

ఎల్‌ఓసీల అందజేత

మారేడుపల్లి, అక్టోబరు 1, (ఆంధ్రజ్యోతి): మారేడుపల్లికి చెందిన పూజారి కార్తికేయ అనే బాలునికి రూ.6 లక్షలు, పికెట్ రాంనగర్‌కు చెందిన దేవరాజన్ కృష్ణవేణికి రూ.15 లక్షల విలువ గల ఎల్‌ఓసీలను బుధవారం కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీగణేశ్ బాధితుల కుటుంబ సభ్యులకు పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం అందజేశారు.





లక్ష బెలూన్ల ప్రదర్శనను ప్రారంభిస్తున్న మంత్రి వివేక్ వెంకటస్వామి

మాదక ద్రవ్యాల నిరోధానికి చర్యలు


సికింద్రాబాద్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : మాదక ద్రవ్యాల వ్యాప్తిని నిరోధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బహుముఖ చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి జి.వివేక్ వెంకటస్వామి అన్నారు. సికింద్రాబాద్ జింఖాన మైదానంలో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో 'సే నో టు డ్రగ్స్' పేరిట నిర్వహించిన లక్ష బెలూన్ల ప్రదర్శనను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని అభినందించారు. వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ మాట్లాడుతూ అక్టోబరు 1న వాసవీ క్లబ్ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గార్లపాటి శ్రీనివాసులు, అశోక్‌కుమార్, యాద నాగేశ్వర్ రావు, గంపా నాగేశ్వరరావు, అంబటి ప్రసాద్‌బాబు, శ్రీనివాస్, మారేపల్లి రామారావు, వంకమామిడి రాజేందర్, బెజుగం రాజేశ్వర్‌రావు, ఇరుకుల్ల ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


















డిసెంబరులో టీజీ-సెట్ పరీక్షలు

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రం తరపున ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో టీజీ-సెట్ 2025 పరీక్షలు డిసెంబర్ రెండోవారంలో నిర్వహించనున్నట్లు టీజీ-సెట్ సభ్య కార్యదర్శి ప్రొఫెసర్ బి.శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) మోడ్‌లో నిర్వహించనున్నారు. మొత్తం రెండు పేపర్లు ఉంటాయని, పేపర్-1లో 50 ప్రశ్నలు (100 మార్కులు), పేపర్-2లో 100 ప్రశ్నలు (200 మార్కులు) ఉండగా, పరీక్ష సమయం మూడు గంటలని వివరించారు.

అభ్యర్థులు అక్టోబరు 10 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాల కోసం డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ డాట్ తెలంగాణసెట్ డాట్ ఓఆర్‌జీ, డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ డాట్ ఉస్మానియా డాట్ ఎసి డాట్ ఇన్ వెబ్‌సైట్లను సందర్శించాలని సూచించారు.









మద్యం లోడ్ వ్యాన్‌ను తోస్తున్న స్థానికులు

షార్ట్ సర్క్యూట్‌తో మద్యం డీసీఎంకు మంటలు

రామంతాపూర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): రామంతాపూర్ వైన్ మార్ట్‌కు తరలిస్తున్న మద్యం బాటిళ్ల లోడుతో వస్తున్న డీసీఎం వ్యాన్ స్ఫూర్తి కళాశాల వద్ద ఆగిపోయింది. దీంతో స్థానికులు వ్యాన్‌ను పక్కకు తరలించారు. దీంతో వ్యాన్ పైన ఉన్న విద్యుత్ వైర్లకు మద్యం స్టాక్ తగలడంతో మంటలు అంటుకున్నాయి. కాగా సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పి వేయడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. మద్యం తరలిస్తున్న వ్యాన్ ఓవర్ లోడ్ కారణంగా ప్రమాదానికి గురైందని రామంతాపూర్ ట్రాన్స్‌కో ఏఈ కూతడి లావణ్య తెలిపారు. అయితే ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని ఆమె స్పష్టం చేశారు.



ఉత్తమ సిబ్బందికి అవార్డులు ప్రదానం చేస్తున్న మధుకర్ నాయక్

పారిశుధ్య కార్మికులకు ఉచిత వైద్య శిబిరం

సికింద్రాబాద్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛత హీ సేవ 2025 కార్యక్రమంలో భాగంగా కంటోన్మెంట్ వర్క్‌షాప్‌లో బుధవారం కంటోన్మెంట్ పారిశుధ్య కార్మికులకు సర్దార్ వల్లభ్‌బాయ్ పటేల్ కంటోన్మెంట్ జనరల్ ఆస్పత్రి సహకారంతో హెల్త్ సూపరింటెండెంట్ దేవేందర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కంటోన్మెంట్ సీఈఓ మధుకర్ నాయక్, జాయింట్ సీఈఓ ఆషిఖ్ హుస్సేన్‌లు శిబిరాన్ని ప్రారంభించారు. కార్మికుల పనితీరు కారణంగానే ఈ ఏడాది సికింద్రాబాద్ కంటోన్మెంట్‌కు ఉత్తమ అవార్డు దక్కిందని మదుకర్ నాయక్ ఈ సందర్భంగా తెలిపారు. కాగా ఉత్తమ సిబ్బందికి మధుకర్ నాయక్ అవార్డులు ప్రదానం చేశారు.

సంతోషికి డాక్టరేట్ పట్టా

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి) : డా.బీఆర్.అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ నుంచి 26వ స్నాతకోత్సవంలో వి.సంతోషి పీహెచ్‌డీ డాక్టరేట్‌ను పొందారు. ఈ కార్యక్రమంలో గవర్నర్, విశ్వవిద్యాలయ చాన్సలర్ జిష్ణు దేవ్ వర్మ, వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి ఆమెకు పట్టా ప్రదానం చేశారు. 'గ్రీన్ బ్యాంకింగ్ ఇన్ ఇండియా- ఏ స్టడీ ఆఫ్ ఎస్‌బీఐ అండ్ ఐసీఐసీఐ బ్యాంక్స్' అంశంపై ప్రొఫెసర్ ఎ.సుధాకర్ (రిటైర్డ్) పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. ప్రస్తుతం సంతోషి వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.



గవర్నర్ చేతుల మీదుగా పట్టా అందుకుంటున్న సంతోషి



సీడీఎం కమాండెంట్‌గా మేజర్ జనరల్ శ్రీనివాస్

అల్వాల్, అక్టోబరు1 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్‌లోని కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్ (సీడీఎం) కమాండెంట్‌గా మేజ ర్ జనరల్ జి. శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇన్‌ఫర్మేషన్ సిస్టమ్స్ డైరెక్టర్ జనరల్‌గా పదోన్నతి పొందిన లెఫ్టినెంట్ జనరల్ హర్ష్‌చిబ్బర్ నుంచి ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ నియమానికి ముందు మేజర్ జనరల్ శ్రీనివాస్ ఇటీవల నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ సమయంలో వెస్ట్రన్ కమాండ్ థియేటర్‌లో ఆపరేషనల్ లాజిస్టిక్స్ ప్రణాళిక అమలు బాధ్యతలను విజయవంతంగా నిర్వహించారు. ఆయన విశిష్ట గన్నర్ ఆఫీసర్.. కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్, నేషనల్ డిఫెన్స్ కాలేజ్ పూర్వ విద్యార్థి. వృత్తి పరంగా అనుభవం ఆపరేషనల్ ప్లానింగ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్ వ్యూహాత్మక నాయకత్వం వంటి విభిన్న రంగాల్లో ఆయనకుఅనభవం ఉంది. ఈ అనుభవాన్ని రాబోయే తరం సైనిక నాయకులను రూపొందించడానికి వినియోగించనున్నారు. సీడీఎం అనేది భారత సాయుధ దళాల ప్రధాన శిక్షణ సంస్థ. ఆర్మీ, నేవీ, వైమానిక దళం సీనియర్ అధికారులకు వ్యూహాత్మక నాయకులుగా తీర్చిదిద్దడానికి.. దాంతో పాటు భారత సాయుధ దళాల సామర్థ్యాలను బలోపేతం చేయడానికి సీడీఎం కృషి చేస్తుంది.



బాధ్యతలు చేపట్టిన మేజర్ జనరల్ శ్రీనివాస్



పన్నెండేళ్లుగా బొమ్మల కొలువు

మల్కాజిగిరి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరిలోని సంజయ్‌నగర్‌లో ఓ ఇంట్లో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు పలువురిని అబ్బురపరుస్తుంది. సంజయ్‌నగర్‌కు చెందిన ఆకాంక్ష, అక్షయలు గత 12 సంవత్సరాలుగా దసరా పండుగను పురస్కరించుకుని ప్రతిఏటా సాంప్రదాయబద్ధంగా బొమ్మల కొలువును ఏర్పాటు చేస్తున్నారు. తిలకించేందుకు చుట్టుపక్కల కాలనీలనుంచి పలువురు మహిళలు వచ్చి సంబురపడుతున్నారు. వివిధ రకాల బొమ్మలతో పాటు దేవుళ్ల ప్రతిమలు, అమ్మవార్ల చిత్రపటాలు ఇలా రకరకాల బొమ్మల కొలువుతో ఆ ప్రాంతమంతా భక్తిపారవశ్యంతో మార్మోగిపోతుంది.



సంజయ్‌నగర్‌లో ఏర్పాటుచేసిన బొమ్మల కొలువు





ప్రసన్న వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

బౌద్ధనగర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి శ్రీనివాస్‌నగర్ శ్రీగిరి ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ 48వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. వేదపండితుల నేతృత్వంలో మహాపూర్ణాహరాతి, 108 కలాశాభిషేకం, చక్రతీర్థం, శ్రీపుష్పయాగం, సర్వదర్శనం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. బుధవారం స్వామివారు అశ్వవాహన అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి రాజేష్‌కుమార్, ట్రస్ట్‌బోర్డు చైర్మన్ బసవరాజు శ్రీనివాస్, వైస్ చైర్మన్ వేణుగోపాలరావు, కమిటీ ప్రతినిధులు బాలభాస్కర్, లక్ష్మీనారాయణ, సుబ్రమణ్యం, శివశంకరన్ తదితరులు పాల్గొన్నారు.



అశ్వవాహన సేవలో ప్రసన్న వేంకటేశ్వరస్వామి



నీటి కొలనులో బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న మహిళలు

ఘనంగా బతుకమ్మ వేడుకలు

బోయినపల్లి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : బోయినపల్లి 1వ వార్డులోని జయనగర్ నల్ల పోచమ్మ ఆలయం వద్ద శివపార్వతి అపార్ట్‌మెంట్ ప్రాంతంలో బతుకమ్మ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఫ్రాంటియర్ విద్యాలయం అధినేత సంజీవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన బతుకమ్మ పండుగను తీరొక్క పూలతో జరుపుకుంటున్న మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలు పేర్చి వేడుకలను ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పద్మ, అంబిక, సబిత, భాగ్యమ్మ, మేరీ, అనిత, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.







పహాడి హనుమాన్ ఆలయంలో సీసీ కెమెరాలను ప్రారంభించిన ఏసీపీ సుబ్బయ్య

ఆలయాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి

● ఏసీపీ సుబ్బయ్య

అడ్డగుట్ట, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : ప్రతి ఆలయంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని గోపాలపురం డివిజన్ ఏసీపీ సుబ్బయ్య ఆలయ నిర్వాహకులకు సూచించారు. బుధవారం తుకారాంగేట్‌లోని పహాడి హనుమాన్ ఆలయంలో ఆలయ చైర్మన్ లక్ష్మణ్ ప్రసాద్‌తో ఆలయ ధర్మకర్తల ఆధ్వర్యంలో 16 కెమెరాలను ఏసీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాలను అదుపు చేయడానికి కోసం ఆలయాలు, అపార్ట్‌మెంట్లలో ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తుకారాంగేట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, ఎస్సైలు రవి కుమార్‌లతో పాటు ఎస్సైలు పాల్గొన్నారు.







రథయాత్ర ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేశ్

పెరుమాళ్ వేంకటేశ్వర స్వామి రథోత్సవం

రెజిమెంటల్‌బజార్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ శివాజీనగర్‌లో ఉన్న పురాతనమైన వేంకటేశ్వర పెరుమాళ్ ఆలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. బుధవారం రథోత్సవం కనుల పండుగగా జరిగింది. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ ముఖ్యఅతిథిగా హాజరై పూజలు చేసి రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల తరహాలో ఇక్కడ స్వామి వారికి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఈ ఆలయ ప్రత్యేకత అని తెలిపారు. సాయంత్రం అశ్వవాహన సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి కె.పి.సత్యమూర్తి, కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ యాదవ్, సంతోష్ యాదవ్, వెంకట్రాజు, శేఖర్ ముదిరాజ్, వందన, నాగేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



దుర్గామాత మండప నిర్వాహకుల సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ శశాంక్‌రెడ్డి

నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలి : ఏసీపీ

బౌద్ధనగర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): దుర్గామాత నిమజ్జనాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని చిలకలగూడ డివిజన్ ఏసీపీ శశాంక్‌రెడ్డి మండప నిర్వాహకులకు సూచించారు. బుధవారం సాయంత్రం వారాసిగూడ పోలీస్‌స్టేషన్‌లో దుర్గామాత మండప నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజల భద్రత, ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రశాంతంగా నిమజ్జనాన్ని నిర్వహించుకోవాలని తెలిపారు. నిర్వాహకులకు పలు సూచనలు, మార్గదర్శకాలను సూచించారు. ఈ సమావేశంలో ఇన్‌స్పెక్టర్ మధుసూదన్‌రెడ్డి, అడ్మిన్ ఎస్సై సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం



కీర్తిక (ఫైల్)

బోయిన్‌పల్లి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : స్నేహితులతో సినిమాకు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లిన ఓ యువతి అదృశ్యమైన ఘటన బుధవారం బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్‌ఐ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం ఓల్డ్ బోయినపల్లికి చెందిన మెకానిక్ ఎర్రా శంకర్ కుమార్తె ఎర్రా కీర్తిక (2) రెండు సంవత్సరాలుగా స్థానిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నది. సెప్టెంబరు 30న సాయంత్రం 4 గంటలకు ఆమె తన పాఠశాల సిబ్బందితో కలిసి సినిమాకి వెళ్తున్నానని తండ్రికి చెప్పి ఇంటి నుంచి వెళ్లిపోయింది. కానీ ఆమె తిరిగి ఇంటికి రాలేదని తెలిపారు. అయితే ఆ రోజు ఆమె స్నేహితుల్లో ఎవరు కూడా సినిమాకు వెళ్లలేదని పాఠశాల సిబ్బందిని ఆరా తీయగా తండ్రికి తెలిసింది. ఆమె కోసం బంధువులను ఆరా తీయగా ఫలితం లేకుండా పోయిందని యువతి తండ్రి తెలిపాడని ఎస్‌ఐ పేర్కొన్నారు. కాగా నాలుగు నెలల క్రితం తన కుమార్తె సందీప్ అనే వ్యక్తితో గంటల తరబడి ఫోన్లో మాట్లాడడం చూసానని, తన కుమార్తె కనిపించకుండా పోవడానికి సందీప్ కారణమని అనుమానిస్తున్నాడని ఆమె తండ్రి పేర్కొన్నాడు. యువతి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

గాంధీ ఆస్పత్రి నుంచి రోగి సహాయకురాలి అదృశ్యం



భూమమ్మ (ఫైల్)

బౌద్ధనగర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): గాంధీ ఆస్పత్రి నుంచి రోగి సహాయకురాలు అదృశ్యమైన సంఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా బురుపల్లె గ్రామానికి చెందిన భూమమ్మ(50) తన కుమారుడిని కాలి ప్లాస్టిక్ సర్జరీ నిమిత్తం పదిహేను రోజుల క్రితం గాంధీ ఆస్పత్రిలో చేర్పించింది. కుమారుడికి భూమమ్మ సహాయకురాలిగా ఉంది. సెప్టెంబరు 28న ఉదయం పదిన్నర సమయంలో భూమమ్మ ఎవ్వరికి చెప్పకుండా ఆస్పత్రి నుంచి వెళ్లిపోయింది. ఆమె కోసం కుటుంబసభ్యులు, బంధువులు పలు చోట్ల వెతికినా ఫలితం లేదు. దీంతో కుమార్తె గులకంట భవ్య తన తల్లి కనిపించటం లేదని మంగళవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పెట్టుబడి పేరుతో సైబర్ మోసం

ముగ్గురు సైబర్ నేరగాళ్ల అరెస్ట్

చిక్కడపల్లి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్‌లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మించిన నగరవాసిని మోసం చేసిన కేసులో ముగ్గురు సైబర్ నేరగాళ్లను చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. మైలార్‌దేవ్‌పల్లికి చెందిన మహ్మద్ జహంగీర్ అహ్మద్(40), గోల్కొండకు చెందిన మహ్మద్ జహంగీర్ ఫహిమి అలియాస్ ఫరాజ్(27), మహ్మద్ అఫ్రోజ్ (20)లు కమీషన్ తీసుకొని సైబర్ నేరగాళ్లకు బ్యాంకు ఖాతాలు సమకూర్చుతున్నారు. ఆన్‌లైన్‌లో పెట్టుబడి పేరుతో చిక్కడపల్లికి చెందిన మహిళను మోసం చేసిన సైబర్ నేరగాళ్లు ఆమె వద్ద నుంచి పలుదఫాలుగా రూ.94,800 కాజేశారు, బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న చిక్కడపల్లి పోలీసులు సాంకేతిక ఆధారాలతో బాధితురాలి డబ్బు జమ అయిన బ్యాంకు ఖాతాలను గుర్తించారు. బ్యాంకు ఖాతాలు సమకూర్చిన అహ్మద్, ఫరాద్, అఫ్రోజ్‌ను అరెస్ట్‌చేశారు. అహ్మద్‌పై మహారాష్ట్ర, యూపీలో కేసులు నమోదైనట్లు పోలీసులు గుర్తించారు.

భర్తను సుత్తితో కొట్టి చంపిన భార్య

● కల్లు తాగిన మైకంలో దారుణం

బోరబండ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): తాగిన మైకంలో భర్తను సుత్తితో కొట్టి చంపిన భార్య ఉదంతమిది. బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎస్సార్ హిల్స్ రాజీవ్‌గాంధీనగర్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్ పెద్దకొత్తపల్లికి చెందిన దేవరపాగ బాలస్వామి(60), డి.దేవమ్మ(54) భార్యాభర్తలు. బతుకు దెరువు కోసం చాలా ఏళ్ల క్రితం నగరానికి వచ్చి ఎస్సార్ హిల్స్ రాజీవ్‌గాంధీనగర్ గుడిసెల్లో ఉంటున్నారు. దంపతులిద్దరూ ఉదయాన్నే కూలీ పనికి వెళ్లి, సాయంత్రం ఇంటికి వస్తూ కాంపౌండ్‌లో కల్లు తాగేవారు. తాగిన మైకంలో ఇద్దరూ అరుస్తూ గొడవ పడుతుంటారు. ఈ క్రమంలోనే మంగళవారం రాత్రి కల్లు తాగిన దంపతులిద్దరూ గొడవ పడ్డారు. ఇద్దరి మధ్య మాటామాట పెరగడంతో తీవ్ర ఆవేశానికి గురైన దేవమ్మ ఇంట్లోని పెద్ద సుత్తితో భర్త బాలస్వామి తలపై గట్టిగా మోదింది. తీవ్రంగా గాయపడిన బాలస్వామి అక్కడికక్కడే మృతిచెందాడు. ఇంత జరిగినా చుట్టుపక్కల వాళ్లు రోజూ జరిగే తంతే అనుకొని లైట్‌గా తీసుకున్నారు. దేవమ్మ స్వయంగా బయటకు వచ్చి చెప్పే వరకు విషయం ఎవరికీ తెలియలేదు. సమాచారం అందుకున్న కుటుంబసభ్యులు రక్తపు మడుగులో పడి ఉన్న బాలస్వామిని సమీపంలోని ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. బోరబండ పోలీసులు బాలస్వామి మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. ఇదిలా ఉండగా, మృతుడు బాలస్వామి భార్య దేవమ్మను తరచూ వేధించేవాడని, రక్తం కారేలా కొట్టేవాడని, జుట్టు పట్టి బలవంతంగా బయటకు ఈడ్చుకు వచ్చేవాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో కుటుంబసభ్యులు పేర్కొన్నారు. మంగళవారం సాయం త్రం రాజీవ్‌గాంధీనగర్ బస్తీలో మంత్రి వివేక్ పాల్గొన్న కార్యక్రమంలో కల్లు తాగిన మత్తులో ఉన్న దేవమ్మ డ్యాన్స్ కూడా చేసిందని బస్తీవాసులు తెలిపారు. కుమారుడు డి.వెంకటేష్ ఫిర్యాదు మేరకు బోరబండ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



పద్మారావునగర్, హమాల్‌బస్తీలోని నల్లపోచమ్మ ఆలయంలో పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని



ఉజ్జయినీ మహాకాళి ఆలయంలో మహర్నవమి చండీ హోమం, పూర్ణాహుతి హోమంలో పాల్గొన్న రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్



సీతాఫల్‌మండి రామాలయంలోని అమ్మవారి ఆలయంలో పూజలు చేస్తున్న ఆలయ చైర్మన్ నోముల ప్రకాశరావు తదితరులు



ఉజ్జయినీ మహాకాళి ఆలయంలో మహిషాసుర మర్దిని అలంకారంలో అమ్మవారు

కనుల పండువగా దసరా ఉత్సవాలు



మోండా డివిజన్ శివాజీనగర్, సెకండ్ బజార్లలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాల వద్ద అన్నప్రసాద వితరణలో పాల్గొన్న కార్పొరేటర్ కొంతం దీపిక



మెట్టుగూడలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో పూజల్లో పాల్గొన్న బీజేపీ నాయకురాలు, దిశ కమిటీ సభ్యురాలు శారదా మల్లేష్



తోట ముత్యాలమ్మ దేవాలయంలో తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సర్దార్ నాయక్



బ్రాహ్మణబస్తీ ఆరుమైట్ల మైసమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న బీజేపీ కన్వీనర్ కనకట్ల హరి, మాజీ అధ్యక్షుడు అంబాల రాజేశ్వరరావు



జైదర్గా యూత్ అసోసియేషన్ పూజల్లో మండప ఆర్గనైజర్ బక్కూరి నర్సింగ్ రావు, సాయిబాబా, నటరాజ్, గోవింద్, ప్రకాశ్, అశోక్ తదితరులు



బోయినపల్లి ప్లేగ్రౌండ్‌లో రెజ్లింగ్ కోచ్ సాయిబాబా యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయుధపూజలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ తదితరులు

బౌద్ధనగర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ డివిజన్లో దసరా ఉత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. బుధవారం బౌద్ధనగర్‌లోని కనకదుర్గ ఆలయంలో మహిషాసురమర్దిని అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ చైర్మన్ కొట్ట ధరణీధర్, ప్రధానార్చకులు శ్రీనివాస దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సీతాఫల్‌మండి రామాలయంలో విశాలక్ష్మి ఆలయంలో నిర్వహించిన చండీహోమంలో ఆలయ చైర్మన్ నోముల ప్రకాశరావు పాల్గొన్నారు. బౌద్ధనగర్‌లోని దుర్గామాత మండపంలో చిలకలగూడ డివిజన్ ఏసీపీ శశాంక్‌రెడ్డి, వారాసిగూడ పోలీస్‌స్టేషన్ ఎస్సై మల్లికార్జున్, బీజేపీ నాయకురాలు మేకలకీర్తి, అలాగే వారాసిగూడ బ్రాహ్మణబస్తీ ఆరుమైట్ల మైసమ్మ ఆలయంలో బీజేపీ సికింద్రాబాద్ కన్వీనర్ కనకట్లహరి, మాజీ అధ్యక్షుడు అంబాల రాజేశ్వరరావు, అధ్యక్షుడు నరేష్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌లు పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు రవిప్రసాద్‌గౌడ్ పాల్గొన్నారు.



బౌద్ధనగర్ కనకదుర్గ ఆలయంలో అమ్మవారి పల్లకీ సేవలో పాల్గొని పూజలు చేసిన ఆలయ చైర్మన్ కొట్ట ధరణీధర్, నాయకుడు శ్రీనివాస్ తదితరులు

బౌద్ధనగర్ జీహెచ్‌ఎంసీ ఎంటామాలజీ విభాగం కార్యాలయంలో జరిగిన దుర్గామాత పూజల్లో బీఆర్ఎస్ నాయకులు బెజ్జంకి రాజేష్, సంపత్‌లు పాల్గొని పూజలు చేశారు. మేడిబావి ముత్యాలమ్మ, పోచమ్మ ఆలయంలో అమ్మవారు భద్రకాళిదేవీ అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ చైర్మన్ పరికిబండి కళాప్రకాశ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు కొండల్ వేంకటేశ్వరరావు, రాచమల్ల సంగీత్, అనిల్‌కుమార్, బాలాజీ పాల్గొన్నారు.



బౌద్ధనగర్‌లో జీహెచ్‌ఎంసీ ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో జరిగిన పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు బెజ్జంకి రాజేష్ తదితరులు



వారాసిగూడలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవిప్రసాద్‌గౌడ్ తదితరులు

రోడ్డు ప్రమాదంలో బాలుడి మృతి



సయ్యద్ జయాన్ (ఫైల్)

రాంగోపాల్‌పేట్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : తండ్రికి టిఫిన్ ఇద్దామని సోదరుడితో వచ్చిన ఓ బాలుడు మృత్యువాత పడిన ఘటన రాంగోపాల్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై గంగాధర్ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం బేగంపేట పాటిగడ్డకు చెందిన అబ్దుల్ రెహాన్ సికింద్రాబాద్ మహాత్మాగాంధీ రోడ్డులో గాంధీ విగ్రహం వద్ద ఓ వ్యాపార కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న తన తండ్రికి టిఫిన్ ఇద్దామని బయలుదేరాడు. అతడితోపాటు దసరా సెలవులకు వచ్చిన కజిన్ బ్రదర్ సయ్యద్ జయాన్(10) కూడా రెహాన్‌తో వచ్చాడు. తిరిగి వెళ్లే క్రమంలో వారి ద్విచక్ర వాహనం చెర్మాస్‌కు సమీపంలోని నాలాపై వచ్చే సరికి పక్కనే వెళుతున్న మరో స్కూటర్ ఒక్కసారిగా తగలడంతో వెనుక కూర్చున్న సయ్యద్ జయాన్ డీసీఎం వాహనానికి కింద పడి ప్రాణాలకు కోల్పోయాడు. కాగా అబ్దుల్ రెహాన్‌కు స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు వారిద్దరినీ గాంధీ ఆస్పత్రికి తీసుకువెళ్లే సరికి సయ్యద్ జయాన్ అప్పటికే మృతి చెందాడని డాక్టర్లు నిర్ధారించారు. పాటిగడ్డలో నివాసముంటూ వెల్డింగ్ పనులు చేసుకునే మృతుడి తండ్రి సయ్యద్ జావిద్‌కు సయ్యాద్ జయాన్ మూడవ సంతానం. తండ్రి ఫిర్యాదు మేరకు రాంగోపాల్‌పేట్ పోలీసులు డీసీఎం డ్రైవర్‌పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అలాగే ద్విచక్ర వాహనాదారుడిపై కూడా కేసు నమోదు చేసుకుని అతడి కోసం సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. గురువారం పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించనున్నట్లు ఎసై గంగాధర్ తెలిపారు.

సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన

కాచిగూడ రైల్వే స్టేషన్ వద్ద సైబర్ క్రైం అధికారుల స్పెషల్ డ్రైవ్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): రోజురోజుకూ గణనీయంగా పెరుగుతున్న సైబర్ నేరాలను ఎదుర్కోవడానికి ముందస్తు ప్రయత్నాల్లో భాగంగా హైదరాబాద్ సిటీ పోలీసులు ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నారు. బుధవారం కాచిగూడ రైల్వేస్టేషన్‌లో సైబర్ క్రైంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. సాధారణ ప్రజలతో పాటు ప్రతి రోజూ రైల్వే స్టేషన్‌కు వచ్చే ప్రయాణికులకు తాజా సైబర్‌నేరాల ధోరణులు, డిజిటల్ ప్రపంచంలో భద్రతతో ఎలా ఉండవచ్చన్న అంశాలపై సైబర్ క్రైం పోలీసులు వివరించారు. వీటిలో ప్రధానంగా నకిలీ ఆర్‌టీఓ చలాన్‌లు, పీఎం కిసాన్ యోజన, వాటర్ బోర్డు సేవలకు సంబంధించి నకిలీ సేవలు, హానికరమైన ఏపీకే ఫైల్స్‌తో ఎలా మోసాలు చేశారో ప్రజలకు అవగాహన కల్పించారు. డిజిటల్ అరెస్టు లేదా ఆన్‌లైన్ దర్యాప్తు వంటి బెదిరింపులను అస్సలు నమ్మవద్దని, తెలియని కాల్స్‌కు సమాధానం ఇవ్వవద్దని, అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయడం మానుకోవాలని, డెబిట్, క్రెడిట్ కార్డుల వివరాలు, లేదా ఓటీపీ తెలియని వ్యక్తులతో అసలు పంచుకోవద్దని సూచించారు. సైబర్ నేరాలకు సంబంధించి ఎవరైనా బాధితులు ఉంటే వెంటనే 1930 హెల్ప్ లైన్ నంబరు సమాచారం ఇవ్వాలని, అత్యవసర పరిస్థితుల్లో 871266171 నంబర్‌లో సైబర్ క్రైమ్ యూనిట్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

సమాజ సేవలో పోలీసులు ముందుంటారు

● సీపీ వీసీ సజ్జనార్



దివ్యాంగులకు వీల్‌చైర్లు పంపిణీ చేసిన హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): కేవలం శాంతిభద్రతల పరిరక్షణే కాకుండా, మానవతా దృక్పథంతో ప్రజలకు సేవ చేయడంలో కూడా పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ తెలిపారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లోని కమిషనరేట్‌లో బుధవారం వికలాంగుల నెట్‌వర్క్, ఫ్రీడం అసోసియేషన్, ట్రిపుల్ ఆర్ ఫౌండేషన్, ఎస్‌ఎంసీ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న సీపీ దివ్యాంగులకు వీల్‌చైర్‌లు పంపిణీ చేశారు. సమాజంలోని నిస్సహాయులకు, ముఖ్యంగా దివ్యాంగులకు అండగా నిలవడం మనందరి బాధ్యత అన్నారు. దివ్యాంగులకు వీల్ ఛైర్‌లు పంపిణీ చేసిన స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో అడిషనల్ సీపీ క్రైం తఫ్సీర్ ఇక్బాల్, డీసీపీ అపూర్వారావు, దివ్యాంగుల సంఘాల నాయకుడు ఎం. శ్రీనివాసులు, న్యాయవాది రాపోలు భాస్కర్, డాక్టర్ విజయ భాస్కర్, టీవీ నటుడు లోహిత్‌కుమార్, పీడబ్ల్యూఏ ట్రస్ట్ సభ్యుడు చిదం శ్రీనివాస్, ఎస్‌ఎంసీ ట్రస్ట్ సభ్యులు సామ్రాజ్యలక్ష్మి, కిరణ్ పాల్గొన్నారు.

హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

రాంనగర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నేడు దసరా జమ్మి పూజ

రాంనగర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): రాంనగర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దసరా పండగను పురస్కరించుకుని గురువారం సాయంత్రం 5.30 గంటలకు అడిక్‌మెట్ డివిజన్ బాలాజీనగర్‌లోని పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయం ఆవరణలో దసరా, జమ్మి పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్‌గుప్తా, నేతి సత్యనారాయణగుప్తా, వ్యవస్థాపక అధ్యక్షుడు కె.రాజశేఖర్‌గుప్తా, సంఘం సభ్యులు ఎర్రం శ్రీనివాస్, ఎర్రం శేఖర్, నేతి లక్ష్మణ్, సత్యవర్ధన్, అంజయ్య, సముద్రాల శ్రీనివాస్, ప్రకాష్‌లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాంనగర్ పరిసర ప్రాంతాలలోని ఆర్యవైశ్య సభ్యులందరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ముషీరాబాద్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): హిందూధర్మ పరిరక్షణకు ప్రతిఒక్కరూ పాటుపడాలి అని తెలంగాణ రాష్ట్ర ప్రముఖ్ బ్రహ్మయ్య చౌదరి అన్నారు. బుధవారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతజయంతి ఉత్సవాలలో భాగంగా భోలక్‌పూర్ హౌస్ వద్ద నిర్వహించిన సమావేశానికి బ్రహ్మయ్య చౌదరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆర్ఎస్ఎస్ వంద ఏళ్లలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు దేశ అభివృద్ధికి ఎంతో కృషిచేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు బొగ్గు మురళి, బీజేపీ భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు, రాజశేఖర్, విశ్వేశ్వర్ బబ్లూ, బిజ్జి కనకేష్ కుమార్, మణికంఠం, శివ తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ మోసాల కార్డును విడుదల చేస్తున్న మంత్రి వివేక్ వెంకటస్వామి

రావణ దహనం వైభవంగా నిర్వహిస్తాం

బోరబండ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): కొన్ని దశాబ్దాలుగా జరుగుతున్నట్లే బోరబండ బస్టాపు వద్ద ఈసారి కూడా రావణ దహనం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. బోరబండ సైట్-1 కాలనీ షహీద్ తుర్రెబాజ్ ఖాన్ సామాజిక భవనంలో కార్పొరేటర్ ఎం.డి.బాబా ఫసి యుద్దీన్ ఆధ్వర్యంలో దసరా వేడుకలపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాలకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖల అధికారులకు సూచించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మోసాల పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు ముువ్వా విజయ్ బాబు, బండ్రు శోభారాణి, మల్‌రెడ్డి రాంరెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహ్మద్ ముస్తఫా పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి: శ్రీనివాస్‌గుప్తా

మన్సూరాబాద్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఈ ప్రాంతానికి, తల్లిదండ్రులకు మంచి పేరుప్రతిష్ఠలు తీసుకురావాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా సూచించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో నాగోల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలకు ఉప్పల్ జోన్ అండర్-14, 17 బాలబాలికలను ఎంపిక చేశారు.

టీజీపీసీబీలో జేసీఈఎస్ ఉద్యోగ విరమణ



నాగేశ్వర్‌రావును సత్కరిస్తున్న టీజీపీసీబీ ఉన్నతాధికారులు, ఉద్యోగులు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలిలో జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ సైంటిస్ట్(జేసీఈఎస్)గా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన డి.నాగేశ్వర్‌రావును ఉన్నతాధికారులు, ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. బుధవారం పీసీబీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సభ్య కార్యదర్శి జి.రవి మాట్లాడుతూ జేసీఈఎస్‌గా నాగేశ్వర్‌రావు అందించిన సేవలను ప్రశంసించారు. భావి జీవితం మరింత సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ కాలుష్య నియంత్రణ మండలిలో 35 సంవత్సరాల పాటు పనిచేసే అవకాశం లభించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. సుదీర్ఘమైన ఉద్యోగ జీవితంలో తనకు సహకరించిన అధికారులకు, ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ బి.రఘు, పర్యావరణ శాస్త్రవేత్త ప్రసన్నకుమార్, ఇతర విభాగాల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

పీఎం కిసాన్ లింక్ పంపి రూ 1.45 లక్షలు దోపిడీ

కొత్తపేట, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): ఎల్‌బీనగర్ పీఎస్ పరిధిలో ఓ వ్యక్తికి పీఎం కిసాన్ లింక్ పంపిన సైబర్ మోసగాళ్లు అతడి బ్యాంకు ఖాత నుంచి రూ.1.45 లక్షలను దోచుకున్నారు. ఎస్‌హెచ్‌ఓ వినోద్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... మన్సూరాబాద్‌లో ఉండే కొల్లు శ్రీనివాస్‌రెడ్డి ప్రైవేటు ఉద్యోగి. సెప్టెంబరు 29న రాత్రి 11:15 గంటలకు వాట్సాప్‌లో గుర్తుతెలియని నెం. 9848770684 నుంచి పీఎం కిసాన్ లింక్ వచ్చింది. అతడు ఆ లింక్ ఓపెన్ చేయగానే ఆయన తెలంగాణగ్రామీణ బ్యాంకుఖాతా నుంచి రూ. లక్ష, పంజాబ్ నేషనల్ బ్యాంకు ఖాతా నుంచి రూ.5 వేలు సైబర్ నేరస్థుల ఖాతాల్లోకి బదిలీ అయ్యాయి. వెంటనే అతడు సైబర్ క్రైమ్ టోల్‌ఫ్రీ నెం. 1930కు ఫిర్యాదు చేశాడు. బుధవారం కూడా అతడి తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఖాతా నుంచి రూ.13 వేలు పంజాబ్ నేషనల్ బ్యాంకు ఖాతా నుంచి రూ.27 వేలు ఇతర ఖాతాల్లోకి బదిలీ అయ్యాయని ఫిర్యాదులో పేర్కొన్నాడు. మొత్తం రూ 1.45 లక్షలు అతడి ఖాతాల నుంచి సైబర్ నేరస్థులు బదిలీ చేసుకున్నారు. బుధవారం అతడు ఎల్‌బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

డీఆర్‌సీ కేంద్రం పరిశీలన

యూసుఫ్‌గూడ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక హడావుడి మొదలైంది. ఇప్పటికే ఎన్నికల అధికారులు తుది ఓటరు జాబితాను ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఎన్నికల అధికారి, సికింద్రాబాద్ ఆర్డీవో పి.సాయిరాం, ఏఆర్‌ఓ, సర్కిల్-19 డీఎంసీ రజనీకాంత్‌రెడ్డి, అధికారులు బుధవారం యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్ రెడ్డి(కేవీబీఆర్) ఇండోర్ స్టేడియంలోని డీఆర్‌సీ కేంద్రాన్ని పరిశీలించారు. ఇక్కడి నుంచే పోలింగ్ బూత్‌లకు ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లు వెళ్తాయి. ఈవీఎం, వీవీ ప్యాట్‌లు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌ను తనిఖీ చేశారు. వాహనాలు నిలిపే ప్రాంతాన్ని వారు పరిశీలించారు. నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా ఎన్నిక నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రజలు, రాజకీయ నాయకులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

క్షేత్రస్థాయిలో పారిశుధ్య పర్యవేక్షణను బలోపేతం చేయాలి

● జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): క్షేత్రస్థాయిలో పారిశుధ్య కార్యక్రమాలు ప్రభావవంతంగా జరిగేలా పర్యవేక్షణను బలోపేతం చేయాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. ఖైరతాబాద్ జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో పారిశుధ్య కార్యక్రమాల అమలుపై కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్, ఏసీ శానిటేషన్ రఘు ప్రసాద్‌తో సమీక్ష నిర్వహించారు. ప్రైమరీ కలెక్షన్‌లో ఉన్న లోటుపాట్లు, జీవీపీ క్లియరెన్స్, అదనపు బిన్ల ఏర్పాటు, చెత్త సేకరణలో ఉన్న సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో శానిటేషన్ కార్యక్రమాలు ప్రభావవంతంగా చేపట్టేందుకు అధికారులు పర్యవేక్షణ పెంచాలన్నారు. చెత్త సేకరణ వాహనాలపై పర్యవేక్షణ ఉండాలని, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి చేసిన పనులను పరిశీలించి, ప్రతిపాదిత నిర్మాణాత్మక పరిష్కారాలను కమిషనర్ సమీక్షించారు. నగరంలో స్వచ్ఛత కార్యక్రమాలు మరింత మెరుగుపడాలని, జవాబుదారీతనం, సమయానుకూల చర్యలు, పర్యవేక్షణ పెంచాలని అధికారులను ఆదేశించారు.